# కాంగ్రెస్ అడ్రస్ లేకుండా చేయాలి



పెద్దపల్లి టౌన్ : నినాదాలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి, నాయకులు

- పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి

పెద్దపల్లి టౌన్, నవంబర్ 19: దేశంలో 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేయలేని ప్రగతిని సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో చేసి చూపించారని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి రాష్ట్రంలో ఆ పార్టీ అడ్రస్ లేకుండా చేయాలన్నారు. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు చింతల చిట్టిబాబుకు కాంగ్రెస్ నాయకులు లేనిపోని తప్పుడు మాటలు, వాగ్ధానాలు చేసి బీఆర్ఎస్‌కు దూరంచేయాలని చూశానరి, కానీ నాలుగు రోజుల్లోని చిట్టిబాబు తిరిగి బీఆర్ఎస్‌లోకి రావాడం సంతోషంగా ఉందని చెప్పారు. చైర్‌పర్సన్ నివాసంలో చిట్టి బాబు తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. రానున్న రోజుల్లో చిట్టి బాబుకు మంచి అవకాశాలు వస్తాయని ఎవ్వరూ ఏం చెప్పిన నమ్మకూడదన్నారు. మనందరికి అండగా బీఆర్ఎస్ ఉన్నదని విషయాన్ని గుర్తుంచుకోవాలని ధీమా ఇచ్చారు. ఇక్కడ చింతల చిట్టిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి కన్నతల్లి లాంటి బీఆర్ఎస్‌ను వీడానని, కాంగ్రెస్ విధి విదానాలు బాగలేవని, సిన్సియర్‌గా పనిచేసే నన్ను కొంత మంది కావాలని బలవంతగా తీసుకెళ్ళారని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ 11వ వార్డు కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, నాయకులు వైద శ్రీనివాస్, కాశీపాక వాసు, యెన్నం రవీందర్, ఈదునూరి నర్సింగ్, పల్లె మధు తదితరులున్నారు.

**అభివృద్ధి ప్రధాతను గెలిపించండి**

పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు రఫిక్‌ఉల్లాఖాన్ ప్రజలను కోరారు. 14వ,వార్డులో ఇంటింటికీ వెళ్లి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కర పత్రాలు పంపిణి చేయడం తోపాలు దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు ఎండీ రెహమాన్, రిజ్వాన్, సూఫియా, లాయాక్, యాకుబ్, ఫహీం పాల్గొన్నారు.

**డీఎంఆర్ గెలుపుకోసం ప్రచారం..**

పెద్దపల్లి, నవంబర్19: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి (డీఎంఆర్) గెలుపు కోసం పెద్దపల్లి పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం. ఆదివారం పెద్దపల్లి 26వ వార్డులో ఇంటిం టా ప్రచారం చేస్తూ, మ్యా నిఫెస్టో కరప్రతాలను అందిస్తు, కారు గుర్తుకు ఓ టు వేయాలని విజ్ఞప్తి చేశారు. కుక్క విక్రమ్, కుక్క నారాయణ, కుక్క అశోక్, మైసయ్య, పెర్క శివ విజ్ఞాన్, కుక్క ప్రణయ్, కుక్క అభినవ్, ఆంజనేయులు,సిద్ధూ పాల్గొన్నా రు.

**ఇంటింటా ప్రచారం**

కాల్వశ్రీరాంపూర్, నవంబర్19: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతోఎమ్మెల్యే గా గెలిపించాలని కోరుతూ కాల్వశ్రీరాంపూర్, మల్యాల, మంగపేట, మడిపల్లి కాలనీ లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగు తూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం మనోహ ర్‌రెడ్డి అధిక మెజీర్టీతో గెలుపొందాలని కాల్వశ్రీ రాంపూర్ పోచమ్మ దేవాలయంలో పూజలు చేశారు. కార్య క్రమంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, ఎంపీటీసీ మాదాసి సువర్ణ రాంచంద్రం, ఉప సర్పంచ్ కర్ణాకర్‌రావు, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, ఖదీర్, బర్ల తిరుపతి, పులి రాంరెడ్డి, సాంబశివరావు, అనుమ కుమార్, తూండ్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం**

సుల్తానాబాద్, నవంబర్ 19 : రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుం దని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఐల రమేశ్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి అన్నారు. పట్టణంలోని ఐదు ఆరో వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సమత స్థానం లభిస్తుందని అభివృద్ధి సంక్షేమ పథకాలలో అందించడంలో దేశంలోనే మనమే ముందున్నామన్నారు మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి డిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు తమ మేనిఫెస్టోను పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో ఫసేడ్ల మమత పారుపల్లి జ్ఞానేశ్వరి కూకట్ల గోపి గొట్టం లక్ష్మి అనుమల అరుణ బాపురావు రేవెల్లి తిరుపతి నాయకులు గొట్టం మహేష్ తిప్పారపు దయాకర్ సాజిద్ వహీద్ కనక భూషణం వేయికండ్ల నరేందర్ అమ్ముల భూమయ్య గెల్లు ముత్యాలు గెలు మనోహర్ కోట సురేందర్ తదితరులున్నారు



కాల్వశ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు



సుల్తానాబాద్ : ప్రచారం చేస్తున్న నాయకులు



పెద్దపల్లి : మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సర్జరీ వాయిదా వేసుకొని ప్రచారం



ప్రచారం చేస్తున్న సుమద్రాల రాజ్‌కుమార్

పెద్దపల్లి, నవంబర్19: మోకాలికి (ఆపరేషన్) సర్జరీ వాయిదా వేసుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి(డీఎంఆర్) గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తున్నన్నారు. డీఎంఆర్ వీరాభిమాని పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల రాజ్‌కుమార్. రంగాపూర్ గ్రామానికి చెందిన డీఎంఆర్ మెగా బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ పెద్దపల్లి అధ్యక్షుడు సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ తన నివాసంలో అనుకోకుండా కోతులు మీదికి రావడంతో తప్పించుకునే క్రమంలో కింద పడడంతో తీవ్ర మోకాలుకు గాయం కాగా, ఆస్పత్రికి వెళ్లగా, వైద్యులు పరీక్షించి మోకాలుకు ఆపరేషన్ చేయాలని చెప్పారు. కానీ ఆపరేషన్ చేయించుకుంటే దాసరి మనోహర్‌రెడ్డి తరపున ప్రచారం చేయలేనని ఎన్నికల అనంతరం ఆపరేషన్ చేపించుకుంటానని అప్పటి వరకు ఆపరేషన్ వాయిదా వేయించుకున్నాడు. ఎన్నికల వేళా ఆపరేషన్ చేయించుకుని బెడ్ రెస్ట్ తీసుకోవడం కంటే నా గురువు కోసం ప్రచారం చేసి తన గెలుపులో భాగస్వామ్యం అవ్వడమే నాకు సంతోషమని రాజ్‌కుమార్ తెలిపారు. దాసరి మనోహర్ రెడ్డి గెలుపే నాకు ముఖ్యమని, టీంతో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థిస్తానని, ఎంత కష్టమైన ప్రచారం చేస్తానంటున్నాడు రాజ్‌కుమార్.

# గోనె ప్రకాశరావును విమర్శించే నైతిక హక్కులేదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి టౌన్ నవంబర్ 19: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావుపై అసత్య ఆరోపణలు చేసిన ఎలువాక రాజయ్య చిల్లర రాజకీయాలు మానుకొవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీ. సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో మాట్లాడారు. సీఎస్ఆర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంజయ్ విచార్‌మంచ్ నుంచి 1983లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందారని గుర్తు చేశారు. పెద్దపల్లి ప్రజలకు అనేక సేలందించారని తెలిపారు. పెద్దపల్లికి నూతన కోర్టు, జూనియర్ కళాశాల మంజూరుతోపాలు 50 మంది నిరుధ్యోగులకు టెలిఫోన్ ఎస్‌టీడిలు ఇప్పించారన్నారు. మేనకగాంధీ సీఎం నందమూరి తారక రామారావును విమర్శించకూడదని అన్నందుకు, ఎమ్మెల్యే పదవిని తృణప్రాయంగా వదిలివేసిన గొప్ప నేత గోనే ప్రకాశ్‌రావు అని కొనియాడారు. నేటికి వయోవృద్దుల ఆశ్రమంలో ఉంటూ నిజాయితీతో జీవిస్తున్న గోనెను విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదని అన్నారు. ఏలాంటి అవినీతి లేకుండా నేటికి ప్రజల్లో ఉంటున్న మాజీ ఎమ్మెల్యే పైన చేసిన ఆరోనలు అర్ధరహితంమని హితవు పలికారు. ఎలువాక రాజయ్య మున్సిపల్ చైర్మన్‌గా పదవిలో ఉండి కోట్ల రూపాయలు దండుకున్నాడని ఆరోపించారు. రాజయ్యకు ఉద్యోగం ఇప్పించిన గోనే ప్రకాశ్‌రావుపైన విమర్శలు చేయడం విచారకమన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఓదెల జెడ్పీటీసీ గంట రాములు, మాజీ ఏంపీపీ వేముల రామ్మూర్తి, నాయకులు రఫీక్‌ఉల్లాఖాన్, తదితరులున్నారు.

# రూ. 1. 59 కోట్లు జప్తు.. రూ. 1. 17 కోట్లు విడుదల

పెద్దపల్లి, నవంబర్ 19: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, ఎన్నికల అధికారులు నిత్యం తనిఖీలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన తనిఖీల్లో రూ. 1.59 కోట్లు జప్తు చేయగా, అందులో రూ. 1. 17 కోట్లు విడుదల చేసినట్లు పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 1, 59, 46, 860 నగదు జప్తు చేయగా, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ రూ. 1, 17, 46, 860 నగ దును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున రూ. 42 లక్షల నగదు విడుదల చేయలేదన్నారు. అలాగే రూ. 38, 52 , 525 విలువ చేసే అభరణాలు, మొబైల్ ఫోన్లు ,స్పీకర్లు, గొడగడియారాలు, 4.6 కేజీల గాంజా, 2 మోటార్ సైకిల్స్, తదితర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ రూ. 34, 04, 664 విలువ గల అభరణాలు, మొబైల్ ఫోన్లు, స్పీకర్లు మొదలగు వస్తువులను విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సీ–విజల్ యాప్ ద్వారా 156 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 1409 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని తెలిపారు.